01ATP26F_01ATP26F.qxd 27-01-2026 AM 12:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 27 జనవరి 2026 పేజీలు : 04

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

- అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం సారథ్యంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం - ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యమని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఉదయం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా, ముందుగా జాతీయ పతాకావిష్కరణ చేసి ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి ఇంచార్జి జిల్లా కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవ సందేశం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు,న్యాయకోవిదులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వ భౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామని, దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయులందరికీ వందనాలు తెలిపారు. అనంతపురము జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో సూపర్ 6 పథకాలతోపాటు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ 77వ గణతంత్ర దినోత్సవ సంతోష సమయాన మన జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచటానికి అందరు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమన్వయంతో కృషిచేస్తూ జిల్లా ప్రగతిని మీ ముందు ఉంచుటకు సంతోషిస్తున్నానన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం. క్రింద ఈ ఏడాదిలో సుమారు 2.76 లక్షల మంది రైతులకు 382 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా జిల్లాలో 80 శాతం రాయితీతో 28 కిసాన్ డ్రోన్లను అందజేశాం. రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 49 వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించామన్నారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టి కింద 202526వ ఆర్థిక సంవత్సరంలో 240 హెక్టార్లలో 11 వేల 682 మంది రైతులకు సూక్ష్మ సేద్య పరికరములు అందజేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 24 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 2,105 మంది రైతుల నుంచి 25 వేల 574 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి 60 కోట్ల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలకు 48 గంటలలోపు జమ చేశాం. జిల్లాలో 31 కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు మద్దతు ధర అందిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు ప్రజా వేదిక, ప్రతి సోమవారం కలెక్టర్ వారి కార్యాలయం, డివిజన్ మండల గ్రామ, వార్డు సచివాలయం స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సర్వే ద్వారా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మంత్రికి, పార్లమెంటు సభ్యులకు, ప్రభుత్వవిప్‌కు, శాసనమండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు

అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్.. రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

జె.సి ఆధ్వర్యంలో ఉత్సాహంగా 3కె, 2కె రన్ పోటీలు

రాజ్యాంగానికి లోబడి ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలి

»»» 4 లో....

సమిష్టి కృషితో జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధిద్దాం

- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ - ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందేశమిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ముప్పన్నెల జెండాను ఎగురవేస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పి తదితరులు

శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో సమిష్టి కృషి చేసి జిల్లాను సర్వతోముఖాభివృద్ధి సాధిద్దామని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి సతీష్‌కుమార్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్.రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలతో కలసి ముప్పన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పుట్టపర్తి ప్రశాంతి నిలయం భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను గత నవంబర్ నెలలలో వైభవోపేతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రాచీన శిల్పాకళా వైభవానికి, సేవా భావానికి శ్రీసత్యసాయి జిల్లా ప్రతీకగా నిలుస్తోందని, ప్రశాంతి నిలయం, కదిరి ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి, లేపాక్షి, తిమ్మమ్మ మర్రిమాను, పెనుకొండ గగన్‌మహల్, యోగివేమన సమాధి, తోలుబొమ్మలు, హిందూపురం హ్యాండ్లూమ్స్, ధర్మవరం పట్టు చీరలు వంటి ఎన్నో విశేషాలు అడిగడుగునా కనిపిస్తాయన్నారు. స్వర్ణంధ్ర ద్వారా 2047 నాటికి 100శాతం అక్షరాశ్యతతో ప్రతి రంగంలో 15% వృద్ధిరేటు సాధిస్తామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా ఇప్పటివరకు 3.37 లక్షల మంది రైతులకు రూ.5064.83 కోట్ల రుణం అందించామని, ప్రత్యామ్నాయ పంటలు, ఆ పంట నమోదు, అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి ధన్‌ధాన్యకృషియోజన, కిసాన్ డ్రోన్‌లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఉద్యాన శాఖ ద్వారా జిల్లా జిడిపిలో 18% వాటా ఉందని, ఉద్యాన పంటలు 64,859 హెక్టార్లలో విస్తరించిచి దాదాపుగా 12.67 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. పట్టుపరిశ్రమ శాఖ జిల్లాలో 32 వేల మంది రైతులు దాదాపు 58 వేల ఎకరాల్లో మల్బరీ పంట సాగుచేస్తున్నారన్నారు. 2025-26కుగాను జిల్లాలో యేడాదిలో ఇప్పటి వరకు 5,205 మంది రైతులకు 6.12 కోట్ల ఖర్చు చేసి మల్బరీ అండగా నిలిచిందన్నారు. మత్స్య శాఖ 2025 సంవత్సరంలో 12250 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంకుగాను 5,380 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసి 44% ఉత్పత్తి సాధించిందన్నారు. చేనేత, జౌళిశాఖ జిల్లాలో ఉపాధి కల్పించడంలో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ ద్వితీయ స్థానంలో ఉందన్నారు. అంచనా ప్రకారం 28,500 చేనేత మగ్గాలు, 33,274 మంది చేనేత కార్మికులు జీవిస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ భరోసా ద్వారా 33,274 మంది చేనేత కార్మికులు,28500 చేనేత మగ్గాలు పనిచేస్తున్నాయన్నారు. విద్యుత్ శాఖ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి 5,494 వ్యవసాయ సేవలతో 2191 వ్యవసాయ డిటిఆర్‌లు జారీ చేసి రూ.52.96 కోట్ల కేటాయించామన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎంజిఎన్ఆర్‌జిఎస్ ద్వారా జిల్లాలో 2.50 లక్షల జాబ్ కార్డులతో 2.28 లక్షల కూలీలు రూ.154.95 కోట్లు లబ్ధిపొందారన్నారు. డిఆర్‌డిఎ వెలుగు ద్వారా డిసెంబర్ 25 నాటికి 2,62,533 మంది పింఛన్ దారులకు రూ.1037.03 కోట్లు పంపిణీ చేశామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా 17 ప్రీమెట్రిక్, 9 పోస్టు మెట్రిక్ వసతి గృహాలు నడుపుతున్నామని, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 271.84 లక్షల నిధులు విడుదలచేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల అభివృద్ధి కొరకు 2025-26 నికి 187 మందికి రూ.56.92 లక్షల విలువ చేసే ఉపకరణాలు మంజూచేశామన్నారు. సర్వే,ల్యాండ్ రికార్డుల శాఖ ద్వారా డ్రోన్‌ల సహాయంతో ఇప్పటివరకు 370 గ్రామాలలో 6,716.96 చదరపు కిలోమీటర్ల సర్వే చేశామన్నారు. ఫేస్-2లో 9 గ్రామాలకు, ఫేస్ -3లో 25 గ్రామాలకు, ఫేస్-4లో 65 గ్రామాలకు సర్వే నిర్వహించి క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను 29,062 పాసుపుస్తకాలను అందించామన్నారు. దీపం పథకం ద్వారా ఇప్పటి వరకు 10,52,313 మందికి సిలిండర్లు పంపిణీ చేశామని, అందులో రూ.81.20 కోట్లు సబ్సిడీ అందించామన్నారు. గృహ నిర్మాణ సంస్థ ద్వారా 57753 ఇళ్ళు మంజూరుకాగా, వాటిలో లేఔట్‌ల నందు 24,011, సొంత స్థలాల్లో 33,742 ఇళ్ళు మంజూరు కాగా, వాటిలో 28,417 పూర్తయ్యాయని, 29336 నిర్మాణ దశలో ఉన్నాయని, రూ.674 కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమచేశామన్నారు.హంద్రీనివా ద్వారా 19210 టిఎంసిల రిజర్వాయర్లు, చెరువులకు సాగునీరు అందించామన్నారు. వైద్యఆరోగ్య శాఖ 2263 మందికి పౌష్టికాహారం, మందులు, రూ.27,15,600లను ఖర్చు చేశామని, వ్యాధినిరోధక టీకాల ద్వారా 1,38,550 మంది పిల్లలకు 98.09% టీకాలు వేయడం జరిగిందన్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ద్వారా 3,105 మందిని, 108 సర్వీస్ ద్వారా 27,273 మందికి సేవలు అందించామని, సత్యసాయి జిల్లాలో 2,598 మందికి ప్రతి నెలా దాదాపుగా 3.53 కోట్లు ఆరోగ్యభృతి అందిస్తున్నామన్నారు. పర్యాటక శాఖ ద్వారా జిల్లాలో 31 ప్రాజెక్టులకు 60 కోట్లతో పుట్టపర్తిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ 42.50 కోట్లతో మడకశిర సమీపంలో పర్యాటక సదుపాయాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఎన్‌హెచ్ఎఐ ద్వారా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో ఆరు రోజుల్లో 52 కిలోమీటర్ల రోడ్డును నిర్మించి గిన్నీస్ వరల్డ్ రికార్డు నెలకొల్పామన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించామని, యువత ఎన్నికల ప్రక్రియలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతిభా పురస్కారాలు అందుకున్న అధికారులు వీరే...!

పుట్టపర్తి, జనవరి 26, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో నిర్వహించిన గణతంత్ర వేడుకల నందు 66 మంది జిల్లా ఉన్నతాధికారులు, 295 మంది వివిధ శాఖల అధికారులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ చేశారు. ముఖ్య ంగా రెవెన్యూ శాఖలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఎన్‌హెచ్ ఎస్‌డిసి రామసుబ్బయ్య, ఆర్‌డిఓలు పరపాటి సువర్ణ, ఆనంద్‌కుమార్, మహేష్, వివిఎస్.శర్మ, వ్యవసాయ శాఖలో డిఎఓ క్రిష్ణయ్య, ఉద్యనశాఖ డిహెచ్ఓ చంద్రశేఖర్, ఎపిఎంఐపి పిడి బి.సుదర్శన్, పశుసంవర్ధక శాక జెడి శుభదాస్, కోఆపరేటివ్ శాఖ కృష్ణనాయక్, సిరికల్చర్ జెడి శోభారాణి, మత్స్ శాఖ జెడి చంద్రశేఖర్ రెడ్డి, అటవీశాఖ డిఎఫ్ఓ శ్రీనివాసులు, భూగర్భజల శాఖ డిజిడబ్లూవో రాజశేఖర్ రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిడబ్ల్యూఎంఎ పిడి విజయప్రసాద్, మార్కెట్ యార్డు జిల్లా మేనేజర్ గీతమ్మ, పౌరసరఫర శాఖ డిఎస్ఓ పి.జి.వంశీకృష్ణరెడ్డి, డిఎం బి.రాజు, జిల్లాప్లానింగ్ శాఖ విజయ్ కుమార్, వైద్యశాఖ డిఎంహెచ్ఓ ఫైరోజ బేగం, వైద్యశాఖ జిల్లా కోఆర్డినేటర్ డిసిహెచ్ఎస్ మధుసూధన్, హిందూపురం సూపరింటెండెంట్ అన్నపూర్ణ, ఎన్‌టిఆర్ వైద్యసేవ హెల్త్ కేర్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ శ్రీదేవి, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ప్రమీల, స్కిల్ డెవలప్ మెంట్ డిడిఓ హరికృష్ణ, బిసి వెల్ఫేర్ పిడి రాజేంద్రకుమార్, ఎస్‌సి కార్పోరేషన్ ఇఓ ఎం.కుముద, విభిన్న ప్రతిభావంతు శాఖ ఎడి అర్చన, విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, డిఐఇఓ ఎన్.చెన్నకేశవ ప్రసాద్, ఆర్‌అండ్‌బి డిఇ సంజీవయ్య, ఎన్‌హెచ్ఆర్‌అండ్‌బి ఇఇ సంజీవ రాయుడు, పంచాయతీ రాజ్ డిఇ మురళీ మోహన్, ఆర్‌డ బ్ల్యూఎస్ డిఇ మురళీధర్, విద్యుత్‌శాఖ ఎస్ఇసంపత్‌కుమార్, డిపిహెచ్ఓ నరసింహమూర్తి, వాటర్‌రిసోర్స్ ఎస్ఇ రాజ స్వరూప్‌కుమార్, మైనర్ ఇరిగేషన్ డిడబ్ల్యూ ఆర్ఓ విశ్వనాథ్ రెడ్డి, డిపిఓ సమత, జడ్పిసి ఇఓ శివశంకర్, హౌసింగ్ డిఇ కె.వెంకట నారాయణ, డిఐఓ జె.నాగరాజు, పరిశ్రమల శాఖ చీఫ్ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, జడ్పి ఎపిఐఐసి నాగకుమార్, చేనేత, జిల్లా జౌళిశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా దేవాదాక శాఖ అధికారి నరసింహారాజు, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమీషనర్ హేమ, డిటిఓ కరుణ సాగర్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ కృష్ణకుమారి, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిఎస్ఓ విజయశాంతి బాయి, క్రీడాఅభివృద్ధి శాఖ అధికారి కిషోర్, జిల్లానోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి మాధవ నాయుడు, ఎపిఎస్ఆర్‌టిసి ఆర్ఎం మధుసూధన్, జిల్లా ఆహార భద్రత అధికారి దేవరాజ్, కాలుష్యని వారణ అధికారి శశికళ, ఎల్‌డిఎం రమణకుమార్, హిందూపురం మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, కదిరి మున్సిపల్ కమీషనర్ కిరణ్‌కుమార్, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ క్రాంతి కుమార్ తదితరులు ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. అలాగే పోలీస్ శాఖ తరపుర 29మందిపోలీసు అధికారులు ఉత్తమ సేవలు అందించినందుకుగాను అవార్డులు అందుకున్నారు. వారిలో పెనుకొండ డిఎస్పి నరసింగప్ప, సిఐ ప్రభాకర్‌రెడ్డి, సిఐ బొజ్జప్ప, ఆర్ఐ మహబూబ్‌వలి, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి, ఎస్ఐ శ్రీధర్, ఎస్ఐ మునీర్ అహ్మద్, ఎస్ఐరిజ్వాన్‌అహ్మద్, ఎస్ఐ కె.నరసింహులు, ఎస్ఐఎం.రాజేష్, ఆర్ఎస్ఐవీరన్న, హెడ్‌కానిస్టేబుల్‌లు కె.నాగరాజు, సుధాకర్, ఆంత్ర గంగ శివయ్య, తిరుపాల్‌నాయక్, రాజశేఖర్, రామయ్య, గురువెంకటేశ్వర్లు, పిసిలు రామ్మోహన్, రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, శంకర్, సోమశేఖర్, ఎఆర్ మహిళా కానిస్టేబుళ్ళు పద్మశ్రీ, ఎ-6 డిపిఓ ఎం.వి.చంద్రశేఖర్, ఎ-5 డిపిఓ రాఘవేంద్రరాజు, హోంగార్డు లోకేష్, ఆదిమూర్తి, డా.కె.నీలిమ, సోషల్ వర్కర్ భానుజ తదితరులు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్

జాతీయ పతాన్ని ఆవిష్కరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 26 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పోలీసులు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తదనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డి ఆర్ ఓ.ఎ. మాలోల, కెఆర్ ఆర్సి స్పెషల్ డిప్యూటీకలెక్టర్ తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు వసంతలత, రియాజుద్దీన్, యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బెలుగుప్ప, జనవరి 26 ప్రభాతవార్త

జాతీయ జెండాను ఆవిష్కరించిన తహశీల్దారు అనిల్‌కుమార్

బెలుగుప్ప మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తహశీల్దారుకార్యాలయంలో తహశీల్దారు అనిల్ కుమార్ జాతీయ నాయకులకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ వారి నుంచి స్వాతంత్ర్యం పొందినప్పటికీ మనకంటు ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నారు. 1950 జనవరి 26న మన దేశానికి పూర్తిస్థాయి గణతంత్ర రాజ్యాంగం అవతరించింది. ప్రతి ఏటా జనవరి 26న మనం ఎతో గర్వంగా గణతంత్రదినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.డా బిఆర్.అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని అదికేవలం ఒక పుస్తకం కాదని కోట్లాది భారతీయులు స్వేచ్చా, సమానత్వం న్యాయానికి సజీవ సాక్షమని, కుల మత వర్గ విబేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప పత్రమేమన రాజ్యాంగం అని గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమేకాదు. బాధ్యత తీసుకుని దేశ అభివృద్దిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని తెలిపారు. అందులో భాగంగా శ్రీనివాస విద్యానికేతన్, సన్‌రైజర్స్, విద్యానికేతన్ పాఠశాల,జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, మండలపరిషత్‌కార్యాలయం ఆ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస విద్యానికేతన్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలనూకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మినారాయణ, డిప్యూటీ తశీల్దారు మధుసూధన్‌రావు, ఆర్ఐ నగేష్, డా.ప్రియాంక, ఉద్యోగస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా యదేచ్ఛగ మద్యం విక్రయం

డి.హిరెహాళ్ జనవరి 26 ప్రభాతవార్త

వాహనంలో మద్యం విక్రయిస్తున్న దృశ్యం

గణతంత్ర దినోత్సవం రోజున నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను మద్యం దుకాణం ముందే యాజమాన్యం తమ సిబ్బందిచే యథేచ్ఛగా విక్రయించి సొమ్ము చేసుకున్నారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని ఆర్ ఎ ఎస్ మద్యం దుకాణం యాజమాన్యంకు చెందిన వాహనంలో దుకాణంలో పనిచేసే వ్యక్తులు మధ్యాహ్నం నుండే అమ్మకాలు ఇదే చగా ప్రారంభించారు. దండుకున్నోనికి దండుకున్నంత అన్న చందంగా దుకాణం ముందే వాహనం లో మద్యం బాటిళ్ల విక్రయిస్తూ ఒక్కో బాటిల్ పై రూ.30లు నుండి రూ.50లు విక్రయించి మందుబాబులకు కిక్ ఎక్కించి దుకాణం యజమానులు డబ్బులు దండుకున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఇంత తతంగం జరుగుతున్న ఎక్సైజ్ పోలీసులు ఇటువైపు కన్నెత్తి కూడ చూడకపోవడంతో ఎక్సైజ్ పోలీసులే గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుకాణం యాజమాన్యంతో కుమ్మక్కై అనుమతులు ఇచ్చి మద్యం అమ్మకాలు చేయించారా అని మండల కేంద్రంలో పలువురు బాహాటంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మందుబాబులు తాగేందుకు ఒకటి అర బాటిళ్ల తెచ్చుకుంటే దాడులు చేసి కేసులు బనాయించే పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు గణతంత్ర దినోత్సవం రోజు నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మద్యం విక్రయాలను ఎందుకు అడ్డుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకోన్యాయం, పలుకుబడి ఉన్న వారికి మరో న్యాయం ఇది ఎంతవరకు సమంజసమని ఎక్సైజ్ పోలీసులు గణతంత్ర దినోత్సవం రోజున మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటిని, ఈ మద్యం విక్రయాల్లో వారి వాటా ఎంతని మండల కేంద్రంలోని పలువురు వ్యక్తులు ప్రశ్నిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ పోలీసులు గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని మద్యం దుకాణమును సీజ్ చేశామనిపించి మద్యం బాటిళ్ల ముందు రోజే కావలసినంత సరుకు తీసుకొనెలా దుకాణం యాజమాన్యం కు వెసలబాటు కల్పించి విక్రయాలకు తెరలేపారన్న విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు మంద బాబులు మాట్లాడుతూ ఒక్కో బాటిల్ పై రూ. 30లు నుండి రూ.50లు తమ వద్ద నుండి ముక్కు పిండి దండుకొని వారం రోజుల్లో వచ్చే ఆదాయాన్ని ఈ ఒక్క రోజులోనే మద్యం దుకాణం యాజమాన్యం సంపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఘనంగా రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయంతి

కంబదూరు, జనవరి 26, ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న అనంత కృష్ణ శర్మ మనవడు నందానందం

తెలుగు సాహిత్య కవి ,సంగీత కారుడు రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయంతిని కంబదూరు మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. పలువురు మాట్లాడుతూ తెలుగు సాహిత్యపు ఆధునిక వచన శైలీ నిర్మాతలలో అనంత కృష్ణ శర్మ అగ్రేసరుడని పేర్కొన్నారు. అన్నమాచార్యుల వారి కొన్ని వందల కృతులను తెలుగు వారికి అందించిన ఘనత రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మనవళ్లు శ్యాం సుందరం , నందానందం , లక్ష్మణ చారి, కుటుంబ సభ్యులు వైస్ సర్పంచ్ శ్యామంత్ రెడ్డి, వీఆర్వో సూర్యనారాయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భవన్, ప్రజావేదికలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం, జనవరి 26 ప్రభాతవార్త

ఎన్టీఆర్ భవన్‌లో రిపబ్లిక్ డే జరుపుకుంటున్న దృశ్యం

భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడేలా రూపొందిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళ్యాణదుర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు అనంతపురం రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద టిడిపి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరెపల్లి చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజ నేయులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, పట్టణ టిడిపి అధ్యక్షులు శర్మాస్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి షామీర్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

హిందూపురం జనవరి 26 ప్రభాతవార్త

జెండా ఆవిష్కరణలో కమిషనర్, చైర్మన్


ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు మొదలగు చోట్ల ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున జెండా ఆవిష్కరణ చేయగా చైర్మన్ డిఇ రమేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు వెంకట నాగేంద్రబాబు, తదితరులు, ఉద్యోగులు హాజరయ్యారు. అదే విధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 5 లాంతర్ల సర్కిల్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కౌన్సిలర్ రఘు మొదలగు వారు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ లో చైర్మన్ అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ వెంకట శేషులు, శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు.

ఉత్తమ కమిషనర్‌గా మల్లికార్జున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు

హిందూపురం టౌన్ జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కమిషనర్ మల్లికార్జున

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ కమిషనర్ అవార్డు అందుకున్నారు. పట్టణ అభివృద్ధికి, పౌర సేవల్లో చూపిన ప్రతిభకు గుర్తింపుగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును దక్కింది. కమిషనర్ మల్లికార్జునకు అవార్డు రావడం పట్ల మున్సిపల్ చైర్మన్ డి.ఇ రమేష్ కుమార్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో హిందూపురం పట్టణాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయడంలో నిరంతరం కృషి చేస్తూ, పట్టణ అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తాను. ఈ గుర్తింపునిచ్చిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గుమ్మఘట్ట పోలీస్ స్టేషన్లో ,తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న దృశ్యాలు

గుమ్మఘట్ట, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మూడు రంగుల జెండా రెపరెపలాడింది. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖలకు సంబందించిన అధికారులు తమ కార్యాలయాల ఎదుట పతాకావిష్కరణ చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. వివిధ సాంస్కృతిక కార్యాక్రమాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి రజాక్ వలి జెండాను ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ లో రూరల్ సిఐ వెంకట రమణ జెండా ఆవిష్కరణ చేశారు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భవాని, ఎంపీడీఓ విజయరాం ములు,స్వాతంత్ర్యసమరయోదుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి. జెండాను. ఎగురవేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమేష్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనముగా నిర్వహించారు పశువైద్యశాలలో డాక్టర్ నవీన్ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు, కార్యాలయాల్లో జెండాలు ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులతో దేశ నాయకుల వేశధారణతో ఆకట్టుకున్నారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, కార్యదర్శులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కార్యాలయాల అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐ శ్రీధర్‌కు ఉత్తమ అవార్డు

హిందూపురం టౌన్ జనవరి 26 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్ఐ శ్రీధర్.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో హిందూపురం ఒకటవ పట్టణ ఎస్సై శ్రీధర్ కు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావం, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన చొరవకు గాను ఆయనకు ఉత్తమ సేవా అవార్డు లభించింది. సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు.అవార్డు అందుకున్న అనంతరం ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని శ్రీధర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు అందుకున్న ఎస్సై శ్రీధర్ కు హిందూపురం పట్టణంలోని పలు పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, లేపాక్షి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నరేంద్ర, ఎంఆర్‌సిలో ఎంఈఓ నాగరాజు, లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా, జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ నాగరాజు, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుందర్‌రాజులు త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జాతీయ నాయకుల చిత్రపటాలను ఊరేగించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి సేవాభావంతో మెలగాలని వారు సూచించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

బ్రహ్మసముద్రం జనవరి 26 ప్రభాతవార్త

జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండలపరిధిలోని నంతేకొండాపురం గ్రామ సచివాలయం నందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంపిడిఓ రంగ నాయకులు పంచాయతీ కార్యదర్శి అనిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ రంగనాయకులు జాతీయజెండాను ఆవిష్కరించా రు ఆర్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపురంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది, మండల ఎంపీడీవో, ఈవోఆర్డీ ,గ్రామ సర్పంచ్ ఎస్ఎంసి చైర్మన్ సభ్యులు గ్రామ పెద్దలు ఈ వేడుకలలో పాల్గొని ఇటీవలే పాఠశాల నుండి హైదరాబాదులో జరిగిన సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ పోటీల్లో పాల్గొని స్పెషల్ జూరి ప్రైస్ పొందిన విద్యార్థి బి సాత్విక్ మరియు గైడ్ టీచర్ ఎం బి హరికృష్ణని సన్మా నించడమైనది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెల వనిత మల్లి ఉప సర్పంచ్ శాంతి సింగిల్ విండో అధ్యక్షులు ఓబులేసు డిప్యూటీ ఎంపీడీవో సమీర్ ఖాన్ సచివాలయ పంచాయతీ కార్యదర్శి వనిత ఉద్యోగులు మల్లేశ్వరి హనుమంతు ప్రియాంక శ్రీదేవి మనోహర్ లింగరాజు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు ఉపాధ్యాయులు తెదేప నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు పలువురు నేతలు గణతంత్ర దినోత్సవం గురించి ప్రజలకుతెలియ చేశారు.

బసంపల్లిలో రెండు మోటర్ స్టాటర్లు చోరీ

యస్ఐ కుపిర్యాదు చేసిన రైతు అమరా రామిరెడ్డి

శెట్టూరు, జనవరి 26 ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తున్న రైతు

మండల పరిధిలోని బసంపల్లి గ్రామంచెందిన అమరా రామిరెడ్డికి సంభందించిన వ్యవసాయ బోరు మోటర్లకు చెందిన రెండు స్టాటర్లు చోరీకి గురయ్యాయని బాధితరైతు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం పిర్యాదు చేసారు.బాధితుడు తెలిపిన వివరాలిలా...ఆదివారం రాత్రి 11:00గంటల సమయంలో ఈ చోరీ జరిగిందని సుమారు30,000/రూపాయలు నష్టంవాటిల్లినట్లు రైతువాపోయారు. మండలంలో తరచూ ఇలా జరుగుతుండటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు తలెత్తుతున్నాయని చోరీకి పాల్పడిన వారిని పట్టుకొని కఠినంగా శిక్షించి నష్టపోయిన రైతుకు న్యాయ చేయాలనిమండల రైతులు కోరారు.

గుత్తిలో పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు

వైద్యాధికారి ఎల్లప్ప అవార్డు అందుకున్న దృశ్యం, ఏఈ మధు అవార్డు అందుకున్న దృశ్యం

ఎస్ఐ సురేష్‌బాబు అవార్డు అందుకుంటున్న దృశ్యం

గుత్తి, జనవరి 26 ప్రభాతవార్త

గుత్తిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న పలువురు అధికారులకు వారి విధి నిర్వహణ పట్ల ప్రభుత్వం ఉత్తమ అధికారులుగా గుర్తిస్తూ ప్రశంసా పత్రాలను మంజూరు చేసింది. ఈ సందర్భంగా అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌బాబు, ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎల్లప్పలకు సోమవారం జిల్లా కేంద్రంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అదేవిధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఒలుగా విధులు నిర్వహిస్తున్న సురేంద్ర, పవన్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ నరసింహారెడ్డి, మున్సిపల్ విభాగం సిసి చంద్రశేఖర్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. స్థానిక ట్రాన్స్‌కో డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభపిళ్ళై, మండల సహాయ ఇంజనీర్ మధులు, తిరుపతిలో సిఎండి చైర్మన్ శివశంకర్, శ్రీనివాసరావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ స్థానిక హెడ్ కానిస్టేబుల్ చంద్రగిరి వెంకటనారాయణ అమరావతిలో ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి, డైరెక్టర్ రాహుల్ దేవ్‌శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల విద్యాశాఖ జిల్లా డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి మల్లారెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ రుద్రాక్షిలు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఆయా అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని పలువురు వారిని కొనియాడారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


జెండా వందనం చేస్తున్న తహశీల్దార్ మనోజ్‌కుమార్

చిలమత్తూరు, జనవరి 26 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మనోజ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కల్పించినటువంటి రిజర్వేషన్లు, అవకాశాలు, హక్కుల వల్ల ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో పదవులు, ఉద్యోగాలు, సమాన స్వేచ్ఛను పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వీటిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసుశాఖ వారు, కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేలాలు

-ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి

ఉరవకొండ, జనవరి 26 ప్రభాతవార్త

ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన బుధవారం తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు, 13-08-2025 నుండి 04-02-2026 వరకు ప్రోగు చేసిన తలనీలాలు విక్రయానికి సీల్డ్ టెండర్ సహిత బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి సోమవారం తెలిపారు. తలనీలాలు ప్రోగు చేసుకొను వేలం దక్కించుకున్న వారికి 05-02-26 నుండి 04-02-27 వరకు హక్కు ఉంటుందని ఈ వేలంలో పాల్గొనదలచినవారు 2 లక్షల రూపాయలు ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాత్రసామానులు బాడుగకు ఇచ్చుకొను వేలం దక్కించుకున్న వారికి 05-02-26 నుండి 06-02-28 వరకు రెండు సంవత్సరాల వరకు హక్కు ఉంటుందని వేలంలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయలు ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇదివరకే ప్రోగు చేసిన తలనీలాల వేలంలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయలు ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలాలు హిందూ దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు మంజూరు చేసిన ఉత్తర్వులకు లోబడి జరుగుతాయన్నారు.

మధ్యాన్నం నుంచి భూముల కౌలుకు వేలాలు : ఫిబ్రవరి 4వ తేదీన బుధవారం మధ్యాన్నం 2 గంటల నుంచి ఆమిద్యాల, మోపిడి, చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, కోనాపురం, రాచర్ల తండా, మూలగిరిపల్లి గ్రామాల్లోని ఆలయ భూములను 3 సంవత్సరాలు గుత్తకు ఇవ్వడానికి బహిరంగ వేలం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు 500 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంబేద్కర్ ఆశయాలు..

77 వ గణతంత్ర దినోత్సవం నిర్వహించిన చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ కిషోర్..

గుంతకల్ రైల్వే జనవరి 26: ప్రభాతవార్త

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న కాలనీవాసులు.

గుంతకల్ రైల్వే డివిజన్ చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ కిషోర్ నేతృతం లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గుంతకల్ పట్టణంలేని బెంజ్ కొట్టాల కాలనీ అంబేద్కర్ ఆటో స్టాండ్ యందు కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేసి కేక్ కట్ చేశారు. అనంతరం చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ కిషోర్ మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఆధారంగా సామాజిక ప్రజాస్వామ్యాన్ని నిర్మించడంపై దృష్టి పెట్టాలి, కేవలం రాజకీయ ప్రజాస్వామ్యంపైనే కాకుండా, రాజ్యాంగ విలువలను నిలబెట్టడం ద్వారా దేశాన్ని నిజమైన గణతంత్ర రాజ్యంగా తీర్చిదిద్దాలని ఆయన మాటలు గుర్తుచేస్తున్నాయి, ఎందుకంటే రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని నిలబెట్టకపోతే అది కేవలం పేరుకే పరిమితం అవుతుంది. సామాజిక ప్రజాస్వామ్యం (వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ సూత్రాలపై ఆధారపడిన జీవన విధానం) ఉన్నప్పుడే రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడుతుంది. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, ప్రతి ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడేలా రూపొందిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

విద్యార్థులు మంచి విద్యను అభ్యసిస్తే చదివిన పాఠశాలకు చేయూత అందించవచ్చు

సర్పంచ్ ఈ జనార్ధన్. ఏమిచ్చినా ఉపాధ్యాయులు పాఠశాల రుణం తీర్చుకోలేనిది.పూర్వపు విద్యార్థులు.

రొద్దం, జనవరి 26 ప్రభాత వార్త

పాఠశాల వేదికను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఈ జనార్ధన్

చోలే మరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 05 సంవత్సరంలో చదివిన పూర్వపు విద్యార్థులు 2.5 లక్షలతో పాఠశాలలో వేదిక నిర్మించడం జరిగింది విద్యార్థులు మంచి చదువును అభ్యసిస్తే అదే పాఠశాలకు చేయూతనందించిఏదో ఒక రూపంలో సహాయ పడవచ్చని సర్పంచ్ ఈ జనార్ధన్ తెలిపాడు. ఈ సందర్భంగా 77వ గణతంత్ర వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సర్పంచ్ జనార్ధన్ ను ఘనంగా స్వాగతించడం జరిగింది ఉపాధ్యాయులు మాట్లాడుతూ కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడాకారులకు సర్పంచ్ టీ షర్ట్ లను వితరణ చేయడమే కాకుండా ప్రతి ఏడాది పదవతరగతి విద్యార్థులకు ఎక్కువ మార్కులు తెచ్చుకున్న మొదటి విద్యార్థికి 10,000 రెండవ విద్యార్థికి 5000 రూపాయలు చొప్పున ప్రతి ఏడాది బహుమతిగా ఇవ్వడం ఆనవాయితీగా మారిందని అంతేకాకుండా పాఠశాలకు 1.5 లక్షలు ఖర్చు చేసి గేటు చేయించడం జరిగిందని తెలియజేశారు సర్పంచ్ జనార్ధన్ మాట్లాడుతూ నా వంతు సాయమే కాకుండా పూర్వపు విద్యార్థులు అంత ఏకమై చదువుకున్న స్కూలుకు ఏదో ఒక రూపంలో సహాయం అందించాలని ఆలోచన చాలా గొప్పదని ఈ రోజున 2.5 లక్షలతో పాఠశాలలో వేదిక నిర్మించడం ఎంతో గర్వంగా ఉందన్నారు.పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థి కర్నూల్లో ట్రెజరర్‌గా విధులు నిర్వహిస్తున్న అనిల్ చిక్కబళ్లాపురంలో బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న అనిల్ ను విద్యార్థులను సర్పంచ్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహి సర్పంచ్ మారెప్ప పాఠశాల సిబ్బంది పూర్వపు విద్యార్థులు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాగి మేకలపల్లి గ్రామంలో కందులు కొనుగోలు చేస్తాం

రైతులందరూ సమన్వయం పాటించి ప్రకటించిన తేదీల్లో కందులను కొనుగోలు కేంద్రానికి తీసుకురండి. నిర్వాహకులు.

రొద్దం. జనవరి 26 ప్రభాతవార్త.

కందుల గోదామును పరిశీలించిన తెదేపా నాయకులు ఏజెన్సీ సిబ్బంది

28వ తారీకు బుధవారం నుండి మండల పరిధిలోని రాగి మేకలపల్లి గ్రామ సమీపంలో ఉన్న గోదాం దగ్గర కందుల ను కొనుగోలు చేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈసందర్భంగా నిర్వాహకులు తెదేపా నాయకులు తెలియజేస్తూ మండల వ్యాప్తంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన కంది పంటను తేదీల వారీగా ఆయా గ్రామ పంచాయతిల రైతులు మాత్రమే రావాలని ఎప్పటికప్పుడు రైతులతో సమన్వయం చేసుకొని ఏ సమస్య తలెత్తకుండా అందుబాటులో ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సింగర్ అధ్యక్షుడు టైలర్ ఆంజనేయులు సర్పంచ్ కే మంజు మహబూబాషా నిర్వాకుడు సి రామంజి పాల్గొన్నారు.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం

- ప్రజాస్వామ్యం సమానత్వం సూత్రాలను నిలబెట్టడమే గణతంత్ర దినోత్సవం ముఖ్యఉదేశ్యం
- ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పామిడి, జనవరి 26 ప్రభాతవార్త

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని పలువురు పేర్కొన్నారు. పట్టణ రూరల్ ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ షర్మిల, డిటి రామకృష్ణ, మండల ప్రజాపరిషత్ కార్యలయం నందు ఎంపీడీఓ తేజోష్ణ, పోలీస్‌స్టేషన్‌లో సిఐ శివశంకర్‌నాయక్, ఎమ్మార్సీలో ఎంఈఓ జయానాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుభద్రమ్మ, పామిడి మేజర్ పంచాయతీ కార్యాలయం నందు డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి, ఖాదర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తంబాబు, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి, శ్రీ నలంద పాఠశాలలో డైరెక్టర్ రవి, కృష్ణవేణి పాఠశాలలో కరస్పాండెంట్ అనురాధ జాతీయ పథాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ఒక వేడుక మాత్రమే కాదని దేశాభివృద్ధికి దోహదపడటం, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం యొక్క సూత్రాలను నిలబెట్టడం మన సమిష్టి బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహనీయుల సేవలు మరువలేనివి అని కొనియాడారు. ప్రతిఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్తూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇదిలావుండగా సచివాలయాలు, గ్రామపం చాయతీల్లో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలతో నివాళులు అర్పించి జాతీయ పథాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా చేపట్టారు. టిడిపి, జనసేనపార్టీ, బిజేపి సార ధులు బొమ్మా మోహన్, ధనుం జయ, అంజినాయక్, పి.కొత్తపల్లి ప్రాథ మిక వ్యవసాయ సహకార పరప తి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, టిడిపి క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, జూనియర్ అసిస్టెంట్స్ ఖాజా మొయినుద్దీన్, రవి, శానిటరీ మేస్త్రీ సురేష్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, రమణ, విజయ్, లక్ష్మినారాయణ, వేణుగోపాల్, గ్రామపంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుక దృశ్యం.

అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ అధికారుల మన్ననలను పొందుతున్న మధుసూదన్

- సిఎండి చేతుల మీదుగా ఉత్తమ ఏఈగా అవార్డును అందుకున్న మధుసూదన్

పామిడి, జనవరి 26 ప్రభాతవార్త

పామిడి ఏఈగా విధులు నిర్వహిస్తూ గుత్తిలో ఇన్‌చార్జ్‌గా ఉన్నటువంటి మధుసూదన్ విధినిర్వాహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ఉన్నతాధికారులు మన్ననలు పొందు తుండటం గర్వించదగ్గ విషయం అని పలువురు ఉద్యోగులు పేర్కొన్నారు. తిరుపతిలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సిఎండి తేటి శివశంకర్ చేతుల మీదుగా పామిడి ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. మధుసూదన్ అందించిన సేవలకు ఉత్తమ విధ్యుత్ ఏఈగా అవార్డును పొందటం శుభపరిణామం అంటూ భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ పలువురు ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

సిఎండి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఈ మధుసూదన్.

శ్రీ చైతన్య పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ముందుగా జాతీయ నాయ కుల చిత్రపటాల ముందు జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం జెండాను ఎగురవేశారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ..భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవు దినాలలో గణతంత్ర దినోత్సవం కూడా ఒకటి ఈ రోజున మనకి సంపూర్ణమైన రాజ్యాంగం అమలులోకి రావాలని నిర్ణయించారన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, ఏవో గోపాల్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, డీన్లు చిరంజీవి, సిరాజుద్దీన్, ప్రైమరీఇంచార్జ్ అశ్విని, రాధా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శారద ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి

యస్వీ డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో 77వ గణతంత్ర దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. రాజ్యాంగ విలు వలు, పౌరుల హక్కులుబాధ్య తలు, దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించడమే కాకుండా, సమాజంలో సమానత్వం, న్యాయం, సౌభ్రా తృత్వం నెలకొల్పడమే లక్ష్యంగా రూపొంది ంచబడిందని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే ప్రతి పౌరుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఎ.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.టి. శ్రీనివాసులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనాథ్, పిడి యం.రామ్మోహన్, ఎన్ఎస్ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు టి.సుదర్శన్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి ఇస్తున్న దృశ్యం

సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక అనంతపురం 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 26 గణతంత్ర వేడుకలు జరుపుకున్నట్లే ఈ ఏడాది కూడా మరింత కొత్తదనంతో పాఠశాలలో వ్యాసర చన,డ్రాయింగ్,ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.పి. శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లా వణ్య రామ్ జెండా ఆవిష్కరణతో ఈ కార్యక్రమమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభను పొగుడుతూ భావిత రాలకు గుర్తుండే విధంగా కొనియాడారు. పిల్లలు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో వచ్చి వారి ప్రాముఖ్యతను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్యలో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక కమభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతి థిగా విచ్చేసి జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశం ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం భారతదేశానికి ఎంతో ఆదర్శమన్నారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, ఇర్షాద్ అహ్మద్, నాగభూషణం, డీన్ మరియు ఇన్చార్జ్ భవిత, చెన్న కృష్ణ రెడ్డి, క్యాంపస్ ఏవో రామకృష్ణ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవవేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్ఎస్ఎస్ మోక్షిత్ పాఠశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

శ్రీషిర్డిసాయి మోక్షిత్ స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి పాల్గొని జెండాని ఎగుర వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజ్యాంగంలోని విలువలను వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బహుమతులను అందుకుంటున్న విద్యార్థులు

మాంటి స్సోరిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురంన్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌నగర్‌లో, గుత్తి రోడ్ లోని మాంటిస్సోరి పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను పుర స్కరించుకుని పాఠశాల ప్రాంగణాలని ము వ్వన్నెల తోరణాలతో అలంకరిం చారు. పాఠశాల కార్యదర్శి కె.మాధవి గణతంత్ర దినోత్సవం గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు, వారితల్లిదండ్రులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

రూరల్ లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త :

భాతరదేశానికి స్వతంత్రం తీసుకవచ్చిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తామని రూరల్ మండలములోని సర్పంచు లు, పంచాయతీ అధికారులుపేర్కొన్నారు.సోమవారం అనంత రూరల్ మండలపరిధిలోని మండల కార్యాలయాలు,గ్రామసచివాలయాలలోగణతంత్రదినోత్సవ వేడుకలు ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీవో, జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ,మండలఅధికారులు,సర్పంచ్ లు,ఎంపీటీసీలు అధికారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతదేశానికి స్వతంత్రం తీసుకవచ్చిన మహనీయుల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించి జాతీయజెం డానుఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయులు బ్రిటిష్ వారితో పోరాటాలు చేయడం వలనే మనం ఇవ్వాల గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలోని యువత మహనీయుల ఆశయాలను ఆసరగా తీసుకుని వారి అడుగు జాడలలో నడవల న్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, ఎంఈఓ వెంకటస్వామి, జెడ్పిటిసి చంద్రకు మార్, ఎంపీపీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్‌లు సావిత్రి శ్రీని వాసులు, గురుప్రసాద్, ప్రశాంత్ కుమార్, భాస్కర్‌రెడ్డి, కాటప్ప గారి కృ ష్ణారెడ్డి, గంగాధర్‌రెడ్డి, త్రిలోక నాథ్, అమర్నాథ్‌రెడ్డి, శ్రీలక శారద ఆదినారా యణ రెడ్డి, గార్లదిన్నె కృష్ణయ్య, బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి, మూలి లక్ష్మి కళ లోకనాథ్‌రెడ్డి, శివశంకర్, తేజస్విని, మల్లెల పుష్పావతి లింగ మయ్య, లక్ష్మీ దేవి, ఆంజనేయులు యాదవ్, సుబ్బిరెడ్డి, ఆశాబి, సుగాలి పద్మావతి ఆదినారాయణ, ఉదయ శంకర్,ఎంపీటీసీలు పంచాయతీ కార్య దర్శులు సర్దార్ వలి, నరేంద్ర, మల్లి కార్జున, గోవిందరాజులు, పద్మా వతి, హైమావతి, వర్ల శంకర్, పవన్ కుమార్, చరణ్ కుమార్, రఘురాం, సురే ంద్ర, రవళి, హరి, రాఘవేంద్ర ప్రసాద్, మల్లికార్జున, దివాకర్,హేమ దకుమారి, సచివాల యఉద్యోగులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

16ఏళ్లుగా నిరీక్షిస్తున్నాం.. మాకు న్యాయం చేయండి

- ఏపీజీఎన్ఏ నాయకులకు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సస్ వినతి - ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని విజ్ఞప్తి

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో

రెగ్యులర్ స్టాఫ్ నర్సులతో పాటు గత 16ఏళ్లుగా సేవలందిస్తున్నా తమకు న్యాయం జరగడం లేదని.. మీరైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీజీఎన్ఏ నాయకులకు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు విజ్ఞప్తి చేశారు. గవర్నమెంట్ కాంట్రాక్ట్ నర్సస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఏపి తరుపున రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోషియేషన్ జిల్లా నాయకులను కలిశారు. ఇతర సభ్యులతో కలసి వారి సమస్యల్ని వివరించారు. గత 16 సంవత్సరాల నుంచి స్టాఫ్ నర్స్ రెగ్యులర్ పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిలోనే చేస్తున్నామన్నారు. రెగ్యులర్ వారి కంటే ఎక్కువగా పని ఒత్తిడి ఉంటోందన్నారు. ఎన్నో కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొని మా వృత్తికి న్యాయం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎప్పటికైనా కరుణించక పోదా.. మమ్మల్ని రెగ్యులర్ చేస్తారన్న ఆశతో ఎదురు చూస్తున్నామన్నారు. దీనిపై ఇప్పటికే చాలా సార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదన్నారు. 16ఏళ్లుగా తమకు న్యాయం చేయకపోవడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ కి ఇప్పటికైనా న్యాయం చేయాలని వారికి వినతి పత్రం అందజేశారు. రెగ్యులర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షురాలు భానులత, పి.లత మాట్లాడుతూ.. కచ్చితంగా ఈ అంశాన్ని రాష్ట్ర నాయకత్వం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. మిమ్మల్ని రెగ్యులర్ చేసే వరకు మీకు సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఎన్ఏ సభ్యులు సుజిత, సుభద్ర, నీలిమ, అర్షియా, రమ్య, ప్రశాంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుటీవీ ఆటలపోటీలకు విశేష స్పందన

కూడేరు, జనవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం రైతు టీవీ ఆధ్వర్యంలో రైతులకు ఆటాపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలతో పాటు రైతులు కూడా హాజరుకావడంతో క్రీడా ప్రాంగణం సందడిగా మారిపోయింది. మహిళలకు మ్యూజికల్ చైర్, మ్యాచింగ్ గేమ్ లను నిర్వహించగా ఉత్సాహంతో మహిళలు పాల్గొనడం విశేషం. పురుషుల విభాగంలో పోటీలను నిర్వహించారు. ఇరుసు భాగంలో మొదటి బహుమతి ఎర్రిస్వామి గెలుపొందగా రెండవ బహుమతి రాజశేఖర్ మూడవ బహుమతి అంజి గెలుపొందారు. రైతు టీవీ చైర్మన్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సర్పంచ్ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామిలు అందజేశారు.

ఆటల పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు



జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న డిప్యూటీ తహాశీలారు ఆర్.సూర్య ప్రతాప్



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్

శింగనమల, జనవరి 26 ప్రభాతవార్త

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహాశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్దారు ఆర్.సూర్యప్రతాప్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కుమార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎపిడిఓ భాస్కర్, గ్రామ సచివాలయంలో గ్రామ పంచాయితీ సర్పంచు నాగమునెమ్మ, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ నరసింహ రాజు, ఐసిడిఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గాయత్రి, కెజిబివిపాఠశాలలో ప్రిన్సిపాల్ గీతారాణి, సబ్‌రిజిస్ట్రార్‌కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌గురుమూర్తి, గ్రంథాలయంలో బి.కృష్ణ, వెలుగుకార్యాలయం ఏపిఎం ఈశ్వరయ్య, విఆర్ఓ నిరంజన్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బి.నాగభూషణం, జూనియర్ అసిస్టెంట్ ఎస్.ప్రశాంత్, ఏఎస్ఐలు చితంబరయ్య, అశోక్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు పతాకావిష్కరణ చేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏ.టి.పి-8 బ్రాంచ్‌లో ఏ.జి.ఎం. సుబ్బారెడ్డి 77వ గణతంత్ర దినోత్సవానికి హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవం గురించి గంతంత్ర దినోత్సవం గురించి స్వాతంత్ర్య వీరులు గురించి తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. తరువాత కోఆర్డినేటర్ నాగభూషణం, ప్రిన్సిపాల్ నేత్రావతి, డీన్ సుప్రజ, ప్రైమరి కోఆర్డినేటర్ పూజ ప్రీ ప్రైమరి కోఆర్డినేటర్ సభిత, ఇంచార్జులు దేవకృప, రషీదా, అర్షియా, పి.ఈ.టిలు శివ ప్రకాష్, సుహాసిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఘ నతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఉపన్యాసం ఇచ్చారు.

తరువాత విద్యార్థులు పిరమిడ్స్, దేశభక్తి పాటలకు నృత్యప్రదర్శన చేసి విద్యార్థులందరిని ఆకట్టుకున్నారు. చివరిగా జాతీయ గీతాన్ని పాడుకొని ముగించారు.

గుమ్మేపల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

శింగనమల, జనవరి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్‌కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, గ్రామ సర్పంచు దేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం క్లాప్ మిత్రులనుఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవినాయక్, పంచాయితీ కార్యదర్శి కేశవ, దేగల శ్రీనివాసులు, ఫీల్డ్‌అసిస్టెట్ మల్లికార్జున, దేగలహరి, శివారెడ్డి, ఓబులేసు, ఎరిస్వామి, కోయగూరపెద్దన్న, బాలరెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలుపెద్దఎత్తునపాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దేగల కృష్ణమూర్తి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజలు అర్హులు కాదా...??

హెడ్‌మాష్టర్ తీరుపై మండిపడ్డ గ్రామ ప్రజలు

ఆత్మకూరు జనవరి 26 ప్రభాతవార్త

భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడు స్వాతంత్ర దినోత్సవం,గణతంత్ర దినోత్సవం రోజు దేశభక్తితో జెండా వందనం చేయాలని ఆశిస్తాడు.ఆ ఆశ మండల పరిధిలోని సనప గ్రామంలో గల ప్రజలకు నిరాశ మిగిలింది.సనప గ్రామంలో గల హైస్కూల్ హెడ్‌మాష్టర్ నిరంకుశ పద్ధతితో సోమవారం హైస్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలుకు గ్రామ ప్రజలు, విద్యా కమిటీ చైర్మెన్,సర ్పంచ్ కూడా ఆహ్వానించకపోవడంపై గ్రామస్థులు హెడ్‌మాష్టర్ సుధారాణి నిరంకుశ తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా హెచ్ఎం సధారాణి ఇష్టానుసారంగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు.దేశంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్స వేడుకలు నిర్వహిస్తుంటే,సనప హైస్కూల్‌లో ప్రోటోకాల్ నిర్వహించకుండా తూతూ మంత్రంగా హైస్కూల్ ప్రోగ్రామ్‌లు నిర్వహించారని రైతు సంఘం నాయకుడు రామకృష్ణ హైస్కూల్ హెడ్‌మాస్టర్ వ్యవహరిస్తున్న శైలిపై మండిపడ్డారు.ప్రభుత్వం విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మధ్య సత్సంబంధాలు కల్గి ఉండాలని, విద్యా కమిటీ ఏర్పాటు చేసి ఒక హైస్కూల్‌కు విద్యా కమిటీ చైర్మెన్ ఏర్పాటు చేసిన,గ్రామ సర్పంచ్ ఉన్న గ్రామ ప్రజలతో మాకు ఏమి అవసరం అనే ధోరణిలో హెచ్ఎం వ్యవరి స్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.హైస్కూల్‌లో విద్యార్థులకు త్రాగు నీరు సమస్య,హైస్కూల్‌లో గల బోరు రిపేరు చేయించడం వంటి పలు సమ స్యలు ఉన్న తమకు ఏమి తెలియనట్లు వ్యవరిస్తున్నారని,ప్రభుత్వం విద్యాభి వృద్ధి,స్కూల్ అభివృద్ధి కోసం మంజూరై నిధులు మాత్రం ఖర్చు అవుతున్నా యని గ్రామస్థులు తెలిపారు.గతంలో స్కూల్‌లో జరిగే కార్యక్రమాలకు ప్రజలందరికి ఆహ్వానం అందేదని,ఇప్పుడు ఎవరిని ఆహ్వానం లేకుండా ప్రోగ్రాం చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మండలంలో ఘనంగా దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు జనవరి 26 ప్రభాతవార్త

మండలంలోని కార్యాలయాలల్లో,పాఠశాలల్లో 77 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని తహాశీల్దార్,ఎంపిడిఓ ఆయా కార్యాలయాలల్లో లక్ష్మినాయక్,లక్ష్మీనరసింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన మహనీయులకు నివాళులు అర్పించి స్వాతంత్ర్య ఫలాలు భవిష్యత్ తరాలకు అందించే విధంగా,రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు.మండలంలో విశేష సేవలు అందించిన ఎంపిడిఓ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ మానస గౌతమ్,ఆసుపత్రికి చెందిన ప్రీతిలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మెన్ జి,నారాయణ స్వామి,ఎంఎస్ఎంఈ డైరెక్టర్ వెంకటనారాయణ,పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,కన్వీనర్ శ్రీనివాసులు,మండల అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడున్న ఎంపిడిఓ,లక్ష్మి నరసింహ,రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మెన్ జి,నారాయణస్వామి

మినర్వా పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ భక్తిని చాటేకార్యక్రమాలనువిద్యార్థులు ఉత్సాహంగాప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి.భాస్కర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గణతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్ఆర్‌కె పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 26 ప్రభాతవార్త

వికాస్ నగర్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలనుఘనగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జెం డాను ఆవిష్కరించి వందనం చే శారు. విద్యార్థులు దేశ భక్తి పాట లను ఆలపించారు. అనంతరం విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొని విద్యార్థు లకు,ఉపా ధాయయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

బుక్కరాయసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ప్రవేట్ పాఠశాలలు వాణిజ్య సముదాయాల్లో 77వ గణతంత్ర వేడుకలను అధికారులు,వివిద రాజకీయ పార్టీ నాయకులు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగ బుక్క రాయసముద్రం మండల కేంద్రంలో ని గ్రామ సచివాలయం-1 మేజర్ పంచాయితీ సర్పంచు పార్వతి చేతుల మీదుగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.సచివాలం 2,3,4,5 గ్రామ సచివాల యాల్లో సెక్రటరీ టి.పెద్దశ్రీనివాసులు జెండాను ఆవిష్కరి ంచారు. తహాశీల్దార్ కార్యా లయంలో తహాశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడివో సాల్మన్‌రాజ్,పోలీసుస్టేషన్‌ల్లో సిఐ పుల్లయ్య, ప్రాథమిక వైద్య కేంద్రంలో డాక్టర్ స్వాతిలక్ష్మి,ట్రాన్స్కో కార్యాలయంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ సాంబశివ, రామచంద్ర, చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో ప్రధానోపాధ్యాయురాలు వసుందర తోపాటు వివిధ పాఠశాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గ్రామ సచివాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచు పార్వతి

రగ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

బుక్కరాయసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త

కర్నూల్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీ నందు అత్యంత ప్రతిభ కనపరిచిన బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 9వ తరగతి చదు వుచున్న నందిని ఈనెల 30 నుం డి ఫిబ్రవరి 2 తారీఖుకున ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావదంతో విద్యార్థిని నందిని ని హెచ్ఎం నీరజ,పిడి గట్టు నాగరాజు, నాగేంద్ర ప్రసాద్,కోటప్ప, బాలకృష్ణ, ఆది,గోపమ్మ,కమల, ఉమ,వెం కటలక్ష్మి, లీల, సువర్ణ,షబ్బీర్, ఉపాధ్యాయ బృందం అందరూ అభినంది ంచడం జరిగింది.

రగ్బీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైయిన నందిని

ఉత్తమ కానిస్టేబల్ అవార్డు అందుకున్న పెద్దయ్య

బుక్కరాయసముద్రం, జనవరి 26 ప్రభాతవార్త

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలో ఉత్తమ కానిస్టేబల్ అవార్డుకు ఎంపికైయినా 14వ బెటాలియన్ లో విధులు నిర్వహి స్తున్న పెద్దయ్యకు ఉత్తమ కానిస్టేబల్ అవావార్డును. జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ క్యాంపు నందు యూనిట్ కమాండెంట్ ప్రభుకుమార్ చేతులమీదుగా ప్రశంస పురస్కారం అవార్డు అందుకోవడం జరిగింది.

ఉత్తమ కానిస్టేబల్ అవార్డును అందుకుంటున్న పెద్దయ్య

పుష్ప పల్లకి పై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ కొండమీదరాయుడు

బుక్కరాయసముద్రం జనవరి 26 ప్రభాతవార్త

శ్రీ కొండమీదరాయుని బ్రహ్మోత్సవాల్లో భాగంగ సోమవారం తొలిరోజు శ్రీ కొండమీదరాయుడు పుష్ప పల్లకి పై భక్తులకు దర్శనమిచ్చారు.ముందుగా ఉదయం స్వామి వారికి దేవరకొండపైన పుణ్యాహవాచనం,అంకురార్పణ, ధ్వజారోహణం నిర్వహించి సాయింత్రం దేవరకొండ నుంచి బుక్కరాయ సముద్రం గ్రామంలోకి తీసుకొచ్చి వివిద రకాల పుష్పాలతో అలంకరించిన పుష్ప పల్లకి పై గ్రామంలో పురవీదు లగుండా ఊరేగించారు. స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి భక్తులు ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో దేవాదాయ శాఖ ఇఈ రమేష్‌బాబు, ధర్మకర్త నారాయణ స్వామి ,కమిటీ సభ్యలు ,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొ న్నారు. నేడు సింహ వాహణం పై భక్తులకు దర్శనమిస్తారు.



పుష్ప పల్లకి పై ఊరేగుతున్న శ్రీ కొండ మీద రాయుడు

CHANGE OF SURNAME

I, Shaikh Nisar Basha (Old Name) Residing at D.No. 6-151, Chinmaya Nagar, 2nd Cross, Rapthadu (M), Ananthapur District - 515 002, A.P. I have changed my surname from Shaikh Nisar Basha (Old Name) to **SHAIK NISAR BASHA** (New Name) Henceforth, my name being called as **SHAIK NISAR BASHA** for all purposes.

CHANGE OF SURNAME

I, Shaikh Ruksana Banu (Old Name) W/o. Shaik Nisar Basha, Residing at D.No. 6-151, Chinmaya Nagar, 2nd Cross, Rapthadu (M), Ananthapur District - 515 002, A.P. I have changed my surname from Shaikh Ruksana Banu (Old Name) to **SHAIK RUKSANA BANU** (New Name) Henceforth, my name being called as **SHAIK RUKSANA BANU** for all purposes.

CHANGE OF SURNAME

I, Shaikh Shafiya Tasneem (Old Name) D/o. Shaik Nisar Basha, Residing at D.No. 6-151, Chinmaya Nagar, 2nd Cross, Rapthadu (M), Ananthapur District - 515 002, A.P. I have changed my surname from Shaikh Shafiya Tasneem (Old Name) to **SHAIK SHAFIYA TASNEEM** (New Name) Henceforth, my name being called as **SHAIK SHAFIYA TASNEEM** for all purposes.

CHANGE OF NAME

I, Shaik Reyaz (Old name) S/o. Shaik Mahaboob, D.no.7/230-B, Bhagya Nagar, Guntakal Town & Mandal, Anantapuramu Dist, A.P, Pin-515801, I have changed my name from Shaik Reyaz (Old Name) To **Shaik Riyaz** (New name) Hence forth I am being called As **Shaik Riyaz** for all purpose.

కదిరిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కదిరి, జనవరి 26 ప్రభాతవార్త
కదిరి పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్ల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని, జాతి కోసం పరస్పర ప్రేమాభి. మానాలు, ప్రేమఅనుబంధాలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలు తాత్కాలికమైనవని, వాటి అసలైన లక్ష్యం, ప్రాంత, రాష్ట్ర సమాజ అభివృద్ధికావాలన్నారు. ప్రపంచ పటంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ప్రజల శక్తితో ముందుకు సాగుతుందన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేపర్వదినంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగేఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కోర్టు ఆవరణలో న్యాయ మూర్తి జెండా ఆవిష్కరించగా, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వివిఎస్ శర్మ, డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ శివనా రాయణస్వామి, వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయంలో ఏడిఏ సనావుల్లా, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మురళీకృష్ణ, ఎంపిడిఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిపోలప్ప, జనసేనపార్టీ కార్యాలయంలో జనసేన ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీనాయకులు జివిల్ నరసింహులు, సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమ యాదవ్, బిజెపి కార్యాలయంలో ఆపార్టీపట్టణ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో జిల్లా నాయకులు, బ్లూమూన్ విద్యా సంస్థల్లో పాఠశాల చైర్మన్ మంచి శివశంకర్, వాల్మీకి పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, శాంతి నికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ మూమిన్‌సలీం బాషా, హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణచేసి గణతంత్రదినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, వైస్ చైర్మన్లు మున్సిపల్‌కౌన్సిలర్లుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మున్సిపల్‌కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

చిన్నారులతో కలిసి గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్..రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలి

- అనంతపురం ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ కితాబు - అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలకు గుర్తింపుగా మూడు అవార్డులు ప్రదానం

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురంలో మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేయడం గొప్ప వరమని, ఇక్కడి మదర్స్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఇంచార్జ్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో సోమవారం ఏర్పాటు చేసిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మదర్స్ మిల్క్ బ్యాంక్ స్టాల్‌కు జిల్లా స్థాయి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కలెక్టర్ విష్ణు చరణ్ స్టాల్ సందర్శించారు. మిల్క్ బ్యాంక్ ఉద్దేశం, పాల సేకరణ గురించి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఇది వరకే రెండు మిల్క్ బ్యాంక్‌లు ఉండగా తాజాగా ఇటీవల మరో మిల్క్ బ్యాంక్‌ను అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. పాల సేకరణ ఎలా సేకరిస్తారో తెలుసుకున్నారు. సేకరించిన పాలను ఎలా ప్రాసెస్ చేస్తారో డాక్టర్ హేమలత వివరించారు. దీంతో కలెక్టర్ మదర్స్ మిల్క్ బ్యాంక్ పనితీరు అద్భుతమని ప్రశంసించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్‌కు జిల్లా స్థాయిలో బెస్ట్ అవార్డు ప్రకటించారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ నిర్వాహకురాలు డాక్టర్ గుజ్జల హేమలతకు బెస్ట్ అచీవ్మెంట్ అవార్డు ప్రకటించారు. మిల్క్ బ్యాంక్‌లో పని చేసే సునీతకు బెస్ట్ స్టాఫ్ నర్స్ అవార్డు అందించారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి, రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ స్ఫూర్తిగా నిలవాలని కోరుకున్నా రు. మదర్స్ మిల్క్ బ్యాంక్ నిర్వహణకు సంబంధించి మూడు అవార్డులు సొంతం చేసుకున్న ఆర్.ఎం.ఓ హేమలత, మిల్క్ బ్యాంక్ సిబ్బందిని అనంతపురం జీజీహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి బహినందించారు. కార్యక్రమంలో మదర్స్ మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ భాస్కర్ నాయక్, స్టాఫ్ నర్సులు మానస, బోయ సుకన్య, హైమావతి, రమాదేవి, లత, కౌన్సి లర్ రాధ, ల్యాబ్ టెక్నీషియన్లు కామేష్, గీత, ఎం.ఎన్.ఓలు వేంక టసాయి కుమార్, నారాయణ, వలంటీర్లు మండోజీ షాహిద్ ఖాన్, ఓంనాథ్, సెక్యూరిటీ గార్డులు శోభా, నాగరాజు, శ్రీకాంత్, పల్లవి పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యాలు

పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లా సేవలు అమోఘం

రాజకీయ నాయకులు, పంచాయితీ అధికారులు.

అనంతపురం రూరల్, జనవరి 26 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం కక్కలపల్లిక్లస్టర్,పంచాయితీలు అయిన కక్కలపల్లి, రుద్రంపేట, కక్కలపల్లి కాలనీ గ్రామ ప్రజల అవసరాలకు ఖిఅను గుణంగాఎప్పటికప్పుడు తన సిబ్బందిని సమన్వయం చేసుకుంటు అంకిత భావంతో విధులు నిర్వహిస్తు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న యు. హిదయా తుల్లా సేవలు అమోఘమని పలువురు రాజకీయ నాయకులు, పంచాయితీశాఖ అధికారులు, ప్రజలు కొనియడారు.
గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చిన ఆయన సచివాలయ ఉద్యోగులు, కార్మికుల సమన్వ యంతో . రాత్రింపగళ్ళు పనిచేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధికి ఈయన ఖిచేసిన సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించి సోమవారం జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డి పి ఓ నాగరాజు నాయుడు యు. హిదయాతుల్లా కు ఉత్తమ పంచాయితీ కార్యదర్శి అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న యు. హిదయాతుల్లా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయ ఉద్యో గులను సమన్వయం చేస్తు ప్రజల సమస్యలను ఎప్పటీకి అప్పుడు పరిష్కరించడం జరుగు తుందన్నారు. అదే విధంగా గ్రామంలో ఎక్కడా అవినీతికి చోటులే కుండా ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధుల సహకా రంతో పరిష్క రిస్తు పాలనను అందివడం జరుగు తుందన్నారు. 77వ గణతంత్ర దినో త్సవ రోజున కలెక్టర్, డి పి ఓ చేతుల మీదులుగా ఉత్తమ పంచాయితీ కార్యదర్శి అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ . అవార్డు తనకు రావడంలో డిపిఓ, మండల పరిషత్ కార్యాలయ అధికారులు, సచివాలయ ఉద్యోగులు కృషి ఉందన్నారు. ఈ ఖి అవార్డుతో మరింత ఉత్సహంతో ప్రజలకు సేవలు అందిస్తాన్నారన్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు అందుకున్న యు.హిదయాతుల్లా.

రాజ్యాంగ పరిరక్షణ ఎంతో ముఖ్యం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 26 ప్రభాతవార్త
రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణ ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు ఆ దిశగాపోరాడాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైసిపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. జడ్పి చైర్మన్ బోయ గరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, మేయర్ వసీం, పార్టీ నేతలతో కలిసి మహానీయుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని ప్రజల హక్కులను కాపాడటమేకాకుండా ప్రజల రక్షణకు అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాధాన్యత కల్పించారన్నారు. అయితే రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి అంబేద్కర్‌రాజ్యాంగాన్ని పక్కన పెట్టిరెడ్ బుక్‌రాజ్యాంగానికి పెద్దపీట వేశారనివిమర్శించారు. ప్రజాస్వామ్య వాదులంతా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు ప్రాధాన్యం

నంబులపూలకుంట, జనవరి 26 ప్రభాతవార్త
కార్యకర్తల సంక్షేమం, అభ్యున్నతికే ఎల్లప్పుడూ కృషి చేసే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో ప్రతి కార్యకర్త పార్టీ విజయమేలక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర ఆక్టివిటీ కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శివాలయం సమీపంలోని కమ్యునిటీ భవనంలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయికార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి రాష్ట్రకార్యదర్శి పూలశ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త మక్బుల్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యేఅత్తార్‌చాంద్‌బాషా, రాష్ట్రసంయుక్త కార్యదర్శి పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పరిశీలకులు బత్తల హరిప్రసాద్ హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలో సుమారు 1,500 మందితో పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కష్ట కాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు సంస్థాగత నిర్మాణంలో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాలునిర్వహించి కమిటీల ఎంపిక చేపడుతామని, అనుబంధ విభాగాల కమిటీలను కూడాఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు కమిటీల్లోకీలక స్థానం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చే వరకు సోషల్ మీడి యా విభాగం అత్యంత బాధ్య తతో వ్యవహరించాలని సూచిం చారు. ప్రజలతో మమేక మైవారి సమస్యలపై స్పందించే వారికి కమిటీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల సీనియర్‌నాయకులు జగదీశ్వ ర్‌రెడ్డి, బాలకృష్ణనాయుడు,ఎంపిటిసిలు, సర్పంచులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు ప్రాధాన్యం

సహకార సొసైటీ ఉద్యోగుల సమ్మె బాట

అనంతపురం వైద్యం, జనవరి 26 ప్రభాతవార్త
తమ సమస్యలను పరిష్కరించాలని ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆందోళనకు పిలుపునిచ్చింది. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. శ్రీనివాసులు, డి. శ్రీనివాసులు, సహాధ్యక్షుడు పి.హనుమంతరెడ్డి, కోశాధికారి ఎం.హనుమంతరెడ్డి ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27వతేదీన అమరావతి లోని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద వంటావార్పుతో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12వతేదీ వరకు వివిధ రూపాల్లో దశల వారిగా ఆందోళనలు చేపడుతామని, 13న కమిషనర్ కార్యాలయం ముట్టడి చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించని పక్షంలో ఫిబ్రవరి 16వతేదీ నుంచి సహకార సొసైటీలకు తాళం వేసి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అనంతపురం కలెక్టరేట్ జనవరి 26 ప్రభాతవార్త
జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు 77 వ గణతంత్ర దినోత్స వ వేడు కలను జిల్లా పోలీసు కార్యా లయంలో సోమవారం ఉదయం ఘనంగా నిర్వహిం చారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా జాతీయ జెండాను ఎగుర వేశారు. పోలీసు అధికారులకు, జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యో గులకు గణతంత్ర దినోత్సవ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్ , బాబ్జాన్ , తదితరులు పాల్గొన్నారు


జెండా ఆవిష్కరిస్తున్న ఏఆర్ అదనపు ఎస్పీ

రాజ్యాంగానికి లోబడి ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలి

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, జనవరి 26 ప్రభాతవార్త
ప్రభుత్వ ఉద్యోగులు రాజ్యాంగానికి లోబడి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. తొలుత జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం జిల్లాపరిషత్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్య సాధన సాధ్యమైందన్నారు. ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛను అందించేందుకై రాజ్యాంగాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. తమప్రాణాలను, జీవితాలనుత్యాగం చేసి అందించిన రాజ్యాంగాన్ని గౌరవిం చుకోవాల్సిన బాధ్యత ఉం దని గుర్తు చేశ్భారు. అనంతపురం మాజీ సైనికులకు శాలువాలుకప్పి సన్మానించారు. జడ్పి సిఇఓ శివశంకర్, ఏఓలు లెక్కల శ్రీనివాసులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీవాణి, మల్లికార్జున, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్నజడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీలు బలోపేతం చేయండి - డాక్టర్ సాకే శైలజనాథ్

నార్పల జనవరి 26, ప్రభాతవార్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ అనుబంధ సంఘాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వడియం పేట ఆంజనేయులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి సింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ హాజరై ఆయన మాట్లాడుతూ సింగనమల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎస్సీ సెల్ గ్రామ కమిటీలు కార్యకర్తలను కలుపుకొని కమిటీల నిర్మాణాలను చేపట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టిగా పని చేయాలని అదేవిధంగా సింగనమల నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ కాబట్టి మీరు పార్టీ కోసం కచ్చితంగా పనిచేస్తే 2029 వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ఇక్కడ సమన్వయకర్తగా పనిచేస్తున్న శైలజానాథుని నియోజకవర్గంలో ఉన్న ఎస్సీలంతా ఏకతాటిగా ఏకమై అఖండ మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని మీకందరికీ తెలియజేస్తు న్నా అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నియోజకవర్గ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నార్పల ప్రభుదాస్ బుక్కరా యసముద్రం బండారు మారుతి గార్లదిన్నె నారాయణ స్వామి పుట్లూరు సూర్యనారా యణ తదితరులు పాల్గొన్నారు

శైలజనాథ్ ని కలిసిన ఎస్సీ అధ్యక్షులు

జె.సి ఆధ్వర్యంలో ఉత్సాహంగా 3కె, 2కె రన్ పోటీలు

- గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం

తాడిపత్రిఅర్బన్, జనవరి 26 ప్రభాతవార్త
గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 7 గంటలకు 3కె రన్, బాల బాలికలకు 2కె రన్ పోటీలను నిర్వహించారు. ముందుగా 3కె రన్ పోటీలను పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులోని శివుని విగ్రహం వద్ద జె.సి ప్రభాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలు గాంధీ సర్కిల్ వరకు నిర్వహించారు. అలాగే 2కె రన్‌ను 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు మార్కెట్‌యార్డు నుండి గాంధీ సర్కిల్ వరకు నిర్వహించారు. ఇందులో 3కె రన్‌లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 5 వేలు, రెండవ బహుమతి 4 వేలు, మూడవ బహుమతి 3 వేలు, నాల్గవ బహుమతి 2 వేలు, ఐదవ బహుమతి వెయ్యి రూపాయలు అందచేశారు. అదేవిధంగా కన్సోలేషన్ బహుమతి కింది 5 మందికి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున అందచేశారు. అలాగే 2కె రన్‌లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 3 వేలు, రెండవ బహుమతి 2500, మూడవ బహుమతి 2 వేలు, నాల్గవ బహుమతి 1500 రూపాయలు, ఐదవ బహుమతి వెయ్యి రూపాయలు అందచేశారు. అలాగే కన్సోలేషన్ బహుమతి కింది 5 మందికి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున అందచేశారు. అనంతరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జె.సి ప్రభాకర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండావం దనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు షెక్షావలి, తలారి అరుణ, టిడిపి కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

2కె రన్‌ను ప్రారంభిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జె.సి

అహుడా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకావిష్కరణ చేసిన చైర్మన్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్, అహుడ వైస్ చైర్మన్, టి. సి. వరుణ్, సి.విష్ణు చరణ్‌లు

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అహుడా చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త
నగరంలోని అహుడా కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైర్మన్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వైస్ చైర్మన్ టి. సి. వరుణ్, సి.విష్ణు చరణ్ లు జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అహుడా కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరపాలక సంస్థలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

పేపర్ లెస్ శకట ప్రదర్శనలో పాల్గొన్న కమిషనర్, అధికారులు

అనంతపురం జనవరి 26 ప్రభాతవార్త
నగరపాలక సంస్థలో 77వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని కమిషనర్ బాలస్వామి సోమవారం జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా కమిషనర్, మేయర్,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మరియు రాజ్యాంగ రూపకల్పనకు వారు చేసిన అమూల్యమైన కృషిని కమిషనర్ బాలస్వామి గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం పెరేడ్ నందు శకటం ఏర్పాటు చేశారు. పేపర్ మరియు పేపర్‌లెస్ (ఈఆఫీస్) కార్యాలయాల మధ్య ప్రధాన తేడాలను తెలియజేస్తూ నగరపాలక సంస్థ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

శోభాయమానంగా సేవాలాల్ మహరాజ్ శాంతి సద్భావన రథయాత్ర

- సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు నిధులు ఇవ్వాలి - ఎఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రినాయక్

అనంతపురం వైద్యం, జనవరి 26 ప్రభాతవార్త
బంజారాల ఆరాధ్యదైవం సంత్‌శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను పురష్కరించుకుని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మాతాజగదాంబ, సంత్‌శ్రీసేవాలాల్ మహరాజ్ శాంతిసద్భావన రథయాత్ర శోభాయమానంగా జరిగింది. ఫిబ్రవరి 13, 14,15 తేదీల్లో సేవాగడ్ నందు సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను పురష్కరించుకుని సోమవారం ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో సేవాలాల్ శాంతిసద్భావన రథయాత్ర నిర్వహించారు. తొలుత ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానంలో మాతాజగదాంబ అమ్మవారు, సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ చిత్రపటాలకు పూల మాలలు, భోగ్ భండార్ నిర్వహించారు. అనంతరం శాంతిసద్భావన రథయాత్ర నిర్వహించారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన రథయాత్రకు సంత్‌శ్రీసేవాలాల్ మహరాజ్, మాతాజగదాంబ దేవాలయాలు సేవాగడ్ ధర్మాధికారి మాన్యశ్రీ శ్రీమహరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రథయాత్రను ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, విద్యుత్ నగర్ సర్కిల్, ఆదర్శ నగర్ మారెమ్మ దేవాలయం చేరుకుంది. అక్కడ పూజలు నిర్వహించి నాయక్ నగర్‌లోని మారెమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేసి రథయాత్ర ముగిసింది. అంతకు మునుపు ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో సేవాగడ్‌లో నిర్వహిస్తున్న సంత్‌శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రినాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం సంత్‌శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ దేశం, రాష్ట్రం నలమూలల నుంచి బంజారాలంతా రథయాత్రకు హాజరై జయప్రదం చేయడం సంతోషంగా ఉందన్నారు. అయితే బంజారాల హక్కుల కోసం అడిగే దుస్థితి 78 ఏళ్ల సాంత్ర్యం అనంతరం కూడా రావడం బంజారాల దౌర్భాగ్యం అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన గిరిజన బంజారాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. సేవాగడ్ అభివృద్ధికి నిధులు రూ.2 కోట్లు మంజూరు చేయాలని కోరారు. బంజారాలకు రాజకీయంగా ప్రోత్సహించడం లేదన్నారు. ఎస్టీలను రాష్ట్ర యూనిట్ చేయడంతో ఏ ఒక్కరికి కూడా రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. నేటికి తండాల్లో రోడ్లు, సెల్‌టవర్‌లు, పాఠశాలలు, వైద్యశాలలు లేని దుస్థితి నెలకొందన్నారు. తండాల్లో సమస్యలు ప్రభుత్వం దృష్టిలో లేనట్లు ఉందన్నారు. తమలాంటి వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అపాయింట్‌మెంట్ ఇస్తే మా కష్టాలు తెలియజేస్తామన్నారు. గత ప్రభుత్వంలోనైనా టిటిడి బోర్డ్ సభ్యులుగా బంజారాలకు అవకాశం కల్పించారని, కూటమి ప్రభుత్వంలో బంజారాలను పూర్తిగా పక్కన పెట్టినట్లు కనిపించడం బాధిస్తోందన్నారు. ధర్మాధికారి మాన్యశ్రీ శ్రీమహరాజ్ మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ మాట్లాడుతూ శాంతి సద్భావన రథయాత్ర ప్రతి ఏడాది నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని, సేవాలాల్ జయంతి ఉత్సవాలను నాంది పలుకుతూ అందరిని ఆహ్వానించడంతో పాటు సమాజంలో శాంతి కలగాలని మాతాజగదాంబ, సేవాలాల్ మహరాజ్‌ను కొలుస్తామన్నారు. ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జఠావత్ రాంబాబు మాట్లాడుతూ బంజారాల సమస్యలు పరిష్కరించకపోతే లక్ష మందితో చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. బంజారాల పట్ల ప్రభుత్వాలు చూసి హక్కులు అమలు చేయాలన్నారు. ఏఐబిఎస్ఎస్ యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు విష్ణుచౌహాన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర నాయక్ మాట్లాడుతూ బంజారాలు ఐక్యమత్యం చాటుతూ నిర్వహించిన శాంతిసద్భావన రథయాత్ర బంజారాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, మాజీ టిటిడి బోర్డ్ సభ్యులు సి.అశ్వర్థనాయక్, సేవాగడ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎస్‌కె.కేశవనాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్, కోశాధికారి బాలాజీ నాయక్, ట్రస్టీలు రంగ్లా నాయక్, రంగా నాయక్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీరాములు నాయక్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గోపాల్, జిల్లా కోశాధికారి నారాయణ నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుగుణబాయి, శివమణి బాయి తదితరులు పాల్గొన్నారు.

శాంతి సద్భావన యాత్రలో పాల్గొన్న బంజారాలు